క్లుప్తంగా

వరద బాధితులకు విరాళం



సిరికొండ: మండలంలోని కొండూర్ గ్రామంలో వరద బాధితులకు పలువురు విరాళం అందజేశారు. అమెరికాలో ఉంటున్న గ్రామానికి చెందిన లింబన్న కుమారులు సతీశ్, నితీశ్‌ల స్నేహితులు రూ. 51,112, హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న వినయ్, ప్రణయ్‌లు రూ.8,888 విరాళమిచ్చారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ రమేశ్‌రెడ్డి, నరేశ్, సురేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నిజామాబాద్ సిటీ: విదేశీ పత్తి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వ సుంకాల తగ్గింపును ఉపసంహరించుకోవాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో తెలంగాణ రైతు సంఘం, సీఐటీయూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పత్తి పంటకు గిట్టుబాటు ధర అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, నూర్జహాన్, పెద్ది వెంకట్ రాములు పాల్గొన్నారు.

వరద నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలి



నిజామాబాద్ సిటీ: భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. సమావేశంలో రమేశ్‌బాబు, పెద్ది వెంకట్రాములు, నూర్జహాన్, వెంకటేశ్, సుజాత, విఘ్నేశ్, రాజు, చక్రి, అంజయ్య, అబ్దుల్, రాములు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఎల్లమ్మగుట్ట మున్నూరుకాపు సంఘ భవనంలో జీఆర్ మెమోరియల్ వేల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఆదివారం సత్కరించారు. నవ్యభారతి గ్లోబల్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న అజ్మత్‌ఖాన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు, సొసైటీ అధ్యక్షుడు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఐ చర్చిలో..



డిచ్‌పల్లి: మండలంలోని బర్దిపూర్ సీఎస్ఐ వెస్లీ చర్చిలో ఆదివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రెవరెండ్ ప్రెసిబిటర్ ఇన్‌చార్జి, జీడీడీపీ సండే స్కూల్ సెక్రెటరీ దినకర్, ఎస్ దైవకృప జాన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను పూలమాలలతో సత్కరించారు. క్రైస్తవులు, నాయకులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	109,400	వెండి(కిలో)	1,29,500
22 క్యారెట్స్	101,010	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	48	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	40	80	దోసకాయ	15	30
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	60	110	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబీపువ్వు	30	60
వంకాయ	40	80	బీట్‌రూట్	30	60
పాలకూర	50	100	కరివేపాకు	40	80
మెంతికూర	60	110	చామగడ్డ	30	60
కొత్తిమీర	40	80	చిక్కుడుకాయ	60	100
పుదీనా	50	100	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	40	80			

-సుభాష్‌నగర్

సమాజాన్ని మంచి మార్గంలో నడిపించాలి

అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్



ఇస్కాన్ కేంద్రంలో పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

సుభాష్‌నగర్: ప్రజల్లో ఈర్ష, ద్వేషాలు తొలగిపోయి అందరూ ప్రశాంతంగా జీవించాలంటే కేవలం ఆధ్యాత్మిక మార్గమే సాధ్యమని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. సమాజాన్ని మంచి మార్గంలో నడిపించడానికి ఇస్కాన్ వంటి ఆధ్యాత్మిక సంస్థల సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. భాద్రపద పౌర్ణమి సందర్భంగా నగర శివారులోని ఇస్కాన్ (కంఠేశ్వర్) కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భజనలు, కీర్తనల ద్వారా మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, అందుకే కుటుంబ సమేతంగా దేవాలయాలకు వెళ్లాలని పెద్దలు చెప్పేవారని గుర్తుచేశారు. భాగవత ప్రచారంతో ప్రజల్లో మంచి ఆలోచనలు కలిగేందుకు అవకాశం ఉంటుందని, ఈ ప్రక్రియ నిరంతరం సాగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఇస్కాన్ కేంద్ర సభ్యులు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సెంటర్ అధ్యక్షుడు రామానంద రాయ్ గౌరదాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, ప్రతినిధులు రాజ్‌కుమార్ ప్రభు, రోహిత్ ప్రభు, నితాయి చంద్ ప్రభు, బలరాం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి



చిన్నాపూర్ శివారులో విద్యుత్ తీగలను పరిశీలిస్తున్న నాయకులు


మోపాల్: అకాల వర్షాలతో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ, రైతు సంఘాల రాష్ట్ర నాయకుడు కంజర భూమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బాడ్సి, చిన్నాపూర్, కులాస్‌పూర్ గ్రామాల మధ్య పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాడ్సి సబ్‌స్టేషన్‌కు సంబంధించిన ఇటీవల వేసిన స్తంభాలు అకాల వర్షాలతో నేలకొరిగాయి. వాటిని పరిశీలించిన నాయకులు మాట్లాడుతూ.. రైతుల పంట పొలాల్లో విద్యుత్ తీగలు పడిపోయాయని, విద్యుత్ సరఫరా అవుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పంట పొలాల్లో ఉన్న వైర్లు, స్తంభాలను తొలగించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో స్తంభాలు పడిపోయాయని, వెంటనే వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు సీహెచ్ సాయాగౌడ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్డిక రాజేశ్వర్, హుస్సేన్, నాయకులు జైపాల్, రైతులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



సిరికొండ: స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని రావుట్ల గ్రామానికి ఆదివారం వచ్చిన ఆయన గ్రామ కూడలిలో పార్టీ శ్రేణులతో కలిసి టీ తాగారు. అనంతరం వారితో స్థానిక ఎన్నికలు తదితర అంశాలపై మాట్లాడారు. మాజీ వైస్ ఎంపీపీ తోట రాజన్న, మాజీ ఉపసర్పంచ్ రఘువాస్, నాయకులు తోట రాజేందర్, రవిశంకర్ తదితరులు ఉన్నారు.

కొమ్మ కొమ్మకో గూడు..



ఘన్‌పూర్ పద్మశాలీ సంఘం వెనక చెట్టుకొమ్మలకు పిచ్చుక గూళ్లు

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్ గ్రామంలోని పద్మశాలీ సంఘం వెనక ఉన్న తుమ్మ చెట్టుకు గిజిగాడి (పిచ్చుక) గూళ్లు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. పిచ్చుకలు కొమ్మ కొమ్మకో గూడు కట్టుకొని ఉంటున్నాయి.

ఘనంగా పరబ్రహ్మ యజ్ఞం





నిజామాబాద్ రూరల్: నగరంలోని మున్నూరుకాపు సంఘం వినాయక కల్యాణమండపంలో ఆదివారం పరబ్రహ్మ యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా పరబ్రహ్మ మహరాజ్ మట్లాడుతూ భాద్రపద పౌర్ణమి పరబ్రహ్మ యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామన్నారు.అంతకుముందు వినాయక్‌నగర్ లోని పెద్ద హనుమాన్ ఆలయం నుంచి వినాయక కల్యాణమండపం వరకు పల్లకీ సేవ నిర్వహించారు.

తాత్కాలిక రోడ్డు ఏర్పాటు



సిరికొండ: మండలంలోని గడ్కోల్ నుంచి పుసాల తండాకు వెళ్లడానికి తాత్కాలికంగా రోడ్డును ఏర్పాటు చేశారు. మార్గమధ్యలో ఉన్న వంతెన వద్ద వరదలకు రోడ్డు భారీ ఎత్తున కోతకు గురైంది. అక్కడ మరమ్మతులు చేపట్టడానికి చాలా ఇబ్బందిగా ఉండటంతో ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాలతో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి తాత్కాలికంగా రాకపోకల కోసం మొరం వేసి రోడ్డు వేయించారు. పనులను ఆయన ఆదివారం పరిశీలించారు. ఏఎంసీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భానుచందర్, కలిగోట నర్సారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, బసంత్‌రెడ్డి, గడీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడికి ఘన సన్మానం



పీసీసీ చీఫ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు



మహేశ్‌కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న మారయ్యగౌడ్

పీసీసీ చీఫ్‌ను సన్మానిస్తున్న జిల్లా ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు



పీసీసీ చీఫ్‌ను సన్మానిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ సిటీ/ సుభాష్‌నగర్/ ఖలీల్‌వాడి/ నిజామాబాద్‌నాగారం: పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ ఏడాది కాలం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రముఖులు ఆదివారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, క్రమశిక్షణా సంఘం సభ్యుడు జీవీ రామకృష్ణ, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజా నరేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్, నగర యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రీతం, నవాజ్, భాస్కర్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత మారయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే కాలంలో రాజకీయంగా మరిన్ని విజయాలు సాధించాలని మారయ్యగౌడ్ కొనియాడారు. నగరంలోని మహాలక్ష్మి కాలనీలోని మహేశ్‌కుమార్‌గౌడ్ నివాసంలో జిల్లా, నగర యూత్ కాంగ్రెస్ నాయకులు ఆయనను గజమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా పీసీసీ అధ్యక్షుడిని జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. నాయకులు ఎడ్ల నాగరాజు, రేణిగుంట నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి



వినతిపత్రం అందజేస్తున్న బీసీటీయూ నాయకులు

సుభాష్‌నగర్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను బీసీటీయూ జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్ కోరారు. ఈమేరకు ఆదివారం పీసీసీ అధ్యక్షుడిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. 2003 ఉద్యోగ, ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా, ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరారు. మహేశ్‌కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. న్యాయమైన డిమాండ్ అని, తప్పకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీనిచ్చారు. కార్యక్రమంలో నాయకులు అర్గుల సత్యం, సురేందర్, స్వప్న, విజయ్ కుమార్, రామకృష్ణ, గుత్ప ప్రసాద్, గంగాధర్, విఠల్, మోహన్, మురళీ, మహేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ



భక్తవత్సలం సోదరుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహేశ్‌కుమార్‌గౌడ్

నిజామాబాద్ సిటీ: బాపూజీ వచనాలయం అధ్యక్షుడు భక్త వత్సలంను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆదివారం పరామర్శించారు. ఇటీవల భక్తవత్సలం సోదరుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు.పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్, రైతు సంఘం సభ్యుడు గడుగు గంగాధర్, నాయకులు రత్నాకర్,జావేద్‌అక్రంతదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

హొన్నాజీపేట్ వీడీసీ ఎన్నిక



ధర్పల్లి: మండలంలోని హొన్నాజీపేట్ వీడీసీ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నరహోయిన రాజేందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా రాజారాం మల్లయ్య, క్యాషియర్‌గా అరుణ్, కార్యవర్గసభ్యులుగా రాజేందర్ రెడ్డి, లింబాగౌడ్, లక్ష్మణ్, ఉస్మాన్, భూషణ్, నరసయ్య తదితరులను ఎన్నుకున్నారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషిచేస్తానని చైర్మన్ రాజేందర్ తెలిపారు.

ఆలయాల మూసివేత



డిచ్‌పల్లి: చంద్రగ్రహణం పురస్కరించుకొని ఆదివారం డిచ్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో దేవాలయాలను మూసి ఉంచారు. డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, ఏడో బెటాలియన్ శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి, శ్రీకాశీ విశ్వనాథ ఆలయంతోపాటు ధర్మారం(బి) గ్రామంలోని శ్రీభూదేవి, శ్రీదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ సముదాయాన్ని మూసివేశారు. సోమవారం ఉదయం ఆలయాల శుద్ధి, సంప్రోక్షణ పూర్తిచేసిన తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు.

గోడప్రతుల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: ఈ నెల 10న నిర్వహించే సంచార జాతుల విముక్తి సభను విజయవతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో సంచార జాతుల ప్రతినిధులతో ఆదివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి గోడపత్రులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తొలిసారిగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ నెల 10న రవీంద్రభారతిలో నిర్వహించే సంచార జాతుల విముక్తి దినోత్సవానికి సంచార కులాల ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లపు సమ్మయ్య, వడ్డెర కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ద్యారంగుల నగేశ్, ఓడ్ కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ శరత్, వడ్డెర కుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపాని నర్సింహులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ కొనసాగిన నిమజ్జనాలు



నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు





నిజామాబాద్ రూరల్/ నిజామాబాద్ సిటీ/ జక్రాన్‌పల్లి: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో రెండో రోజు గణేశ్ నిమజ్జనాలు సందడిగా కొనసాగాయి. జిల్లా కేంద్రంతో పాటు గ్రామాల్లో నెలకొన్న గణనాథుడి విగ్రహాలు నిమజ్జనానికి బయలుదేరాయి. నగరంలోని 8 ఫీట్ల కంటే ఎక్కువగా ఉన్న గణేశ్ విగ్రహాలను బాసర గోదావరి నదికి తరలించారు. జిల్లా కేంద్రంలోని పోచమ్మ గల్లీలో ఉన్న 58 ఫీట్ల గణేశ్ విగ్రహాన్ని నిర్వాహకులు అక్కడే నిమజ్జనం చేశారు. జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జనానికి మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాకేంద్రంతోపాటు బాసర, ఉమ్మెడలో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఉమ్మెడ, బాసరలో జరుగుతున్న గణేశ్ నిమజ్జనాన్ని పరిశీలించారు. సిబ్బందికి తగిన సూచనలు చేశారు. జక్రాన్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో గణనాథుల శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు.



నగరంలోని పోచమ్మగల్లీలో 58 అడుగుల మట్టి గణపతిని నీటితో నిమజ్జనం చేస్తున్న నిర్వాహకులు



ఉమ్మెడలో సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న కమిషనర్ దిలీప్‌కుమార్



పడకల్‌లో డ్యాన్స్ చేస్తున్న యువకులు, చిన్నారులు

తండాల్లో మెగా హెల్త్ క్యాంప్



బీరప్ప తండాలో వంట సామగ్రి అందిస్తున్న వైద్యులు



తండావాసులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ధర్పల్లి: మండలంలోని బీరప్ప తండా, నడిమి తండాలో నేషనల్ సేవా డాక్టర్స్ అసోసియేషన్ (ఎన్ఎస్‌డీఏ), బంజారా డాక్టర్ల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ హెల్త్‌చెకప్, జనరల్ సర్జరీ, గైనకాలజిస్ట్, దంత వైద్యులు, చర్మవ్యాధి నిపుణులు, ఫిజియోథెరపిస్టులు తండావాసులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం డాక్టర్ కే మోతీలాల్ మాట్లాడుతూ భారీ వరదలతో ప్రజలకు చర్మవ్యాధులు, అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. వరద బాధితులకు డాక్టర్ల బృందం నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు హరికృష్ణ, రమేశ్ పవార్, ప్రతిభ, చంద్రకళ, మానస తదితరులు పాల్గొన్నారు.

వద్దన్నా.. చెత్త వేస్తున్నారు



డిచ్‌పల్లి మండల కేంద్రంలోని పాత గ్రోమోర్ వద్ద పారవేసిన చెత్త ను చిందరవందర చేస్తున్న పంది

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని పాత గ్రోమోర్ వద్ద కాలనీవాసులు రోజూ చెత్త పారవేస్తున్నారు. దీంతో దుర్వాసన వెదజల్లి దోమలు, ఈగలు ముసిరి చుట్టుపక్కల వారు ఇబ్బందులు పడుతున్నారు. రైల్వేగేటు పడినప్పుడు వాహనదారులు చెత్త నుంచి వచ్చే దుర్వాసనను తట్టుకోలేకపోతున్నారు. దీంతో గ్రామ పంచాయతీ సిబ్బంది ఆ ప్రాంతంలో చెత్త వేస్తే రూ.500 లు జరిమానా విధిస్తామని కాలనీవాసులను హెచ్చరించారు. అయినా కాలనీవాసులు తీరు మార్చుకోవడం లేదు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఇందూరు తిరుమలగా జెండా బాలాజీ మందిరం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



ఆలయంలో పూజలు చేసిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ



ఆలయ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్ రూరల్: జిల్లా ప్రజలు ఇందూరు తిరుమలగా జెండా బాలాజీ ఆలయాన్ని కొలుస్తారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం జెండా జాతర సందర్భంగా జెండా బాలాజీ ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జెండా బాలాజీ జాతర ఉత్సవాలకు వందేళ్ల ఘనమైన చరిత్ర ఉందన్నారు. కలియుగ వేంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఇందూరు జిల్లా మరింత అభివృద్ధి చెందాలని, జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ల లక్ష్మీనారాయణ, ఇప్పకాయల కిశోర్, ఇల్లెందుల ప్రభాకర్, రవీందర్, గుండ సతీశ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.